క్లుప్తంగా

శ్రీవారి సేవలో..



హబ్సిగూడ: తిరుమల తిరుపతి వేంకటేశ్వర స్వామిని శనివారం మంత్రి సత్యవతి రాథోడ్, ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అరికపూడి గాంధీ దర్శించుకున్నారు. వారివెంట మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బీఆర్ఎస్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, సోలీస్ ఐ ఆస్పత్రి అధినేత నందనంపాటి రాము తదితరులు ఉన్నారు.

నృత్యం.. మనోహరం



ఉప్పల్: ఉప్పల్ మినీ శిల్పారామంలో శనివారం నిర్వహించిన వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కల్పతరు మ్యూజిక్ బృందం అండ్ డాన్స్ అకాడమీ నిరంజనా నాగరాజన్ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. జ్ఞాన గాయత్రి బృందం వందనం గిరినంది, శరణు శరణు, రామ కోదండరామ, ఇదిగో బద్రాద్రి సంగీత కచేరిలో పాటలను ఆలపించి మైమరపించారు.

నేడు మల్లికార్జున స్వామి కల్యాణ మహోత్సవం

అల్వాల్: పాత అల్వాల్‌లోని పాకాల కుంటలోని శ్రీమల్లికార్జున స్వామి ఆలయంలో స్వామివారి కల్యాణ మహోత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యారు. మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా శనివారం గంగతెప్ప తీసుకొని పోవడం నిర్వహించారు. ఆదివారం మధ్యాహ్నం శ్రీమల్లికార్జున స్వామి కల్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సోమవారం కొండ పోచమ్మ తల్లికి బోనాలు, పటము వేయుట తదితర కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.

నగరంలో బూజీ సేవలు

సాక్షి, సిటీబ్యూరో: పార్టీలు, పబ్స్‌లో నచ్చిన పానీయాల సేవనం మితి మీరకుండా నియంత్రించే యాప్ నగరవాసులకు అందుబాటులోకి వచ్చింది. సంస్థ ప్రతినిధులు ఈ విషయాన్ని తెలిపారు. పబ్స్, క్లబ్స్‌లో ప్రీబుకింగ్‌కు వీలు కల్పించే బూజీ ప్రీ పెయిడ్ పెగ్ యాప్ నగరంలో తమ సేవల్ని శనివారం ప్రారంభించింది. హోమ్ డెలివరీ మోడల్ ద్వారా దేశంలో పలుచోట్ల పేరొందిన ఈ ఆన్‌లైన్ వేదికకు ప్రీపెయిడ్ పెగ్ కాన్సెప్ట్ మోడ్రన్ పార్టీయింగ్, పరిమితి మించితే హెచ్చరించడం వంటి ఫీచర్లు ప్రత్యేకతలుగా వివరించారు.

అందరి సహకారంతోనే ఆలయ అభివృద్ధి



రసీదులు అందజేస్తున్న కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి

మల్లాపూర్: నందీశ్వర ఆలయ అభివృద్ధి కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అన్నారు. నాగలక్ష్మీనగర్ కాలనీలోని నందీశ్వరాలయంలో గోత్రనామాలకు సంబంధించిన రసీదులను శనివారం భక్తులకు కార్పొరేటర్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అందరి సహకారంతోనే ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గడ్డమీది శ్రీహరిగౌడ్, పీఆర్ నాగరాజు, పీజీ సుదర్శన్, రాజు, ప్రవీణ్, రఘు, చినింగ్ల శ్రీనివాస్, శివారెడ్డి తదితరులు ఉన్నారు.

టీడీపీకి పూర్వ వైభవం తీసుకొస్తాం

మల్కాజిగిరి: మల్కాజిగిరిలో టీడీపీకి పూర్వ వైభవం తీసుకొస్తామని మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో నూతనంగా నియమితులైన కో ఆర్డినేటర్లు జిల్లా శంకర్, నర్సింహగౌడ్, సంతోష్‌సాగర్, నరేష్ ముదిరాజ్ అన్నారు. మల్కాజిగిరిలో శనివారం వారు విలేకరులతో మాట్లాడారు. ఒకప్పుడు కంటోన్మెంట్‌లో విలీనమైన మల్కాజిగిరి టీడీపీకి కంచుకోటగా ఉండేదన్నారు. రాబోయే రోజుల్లో ఇంటింటికీ టీడీపీ కార్యక్రమాన్ని చేపడుతున్నామని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో జాలయ్యగౌడ్, వెంకట్, అల్వాల్ కృష్ణ, సాయి, విజయ్, బాలరాజు యాదవ్ పాల్గొన్నారు.



బస్తీకి బస్సు ఎప్పుడో..?

- రామంతాపూర్ కాలనీలకు ఆర్టీసీ సేవలు బంద్
- దాదాపు రెండేళ్లయినా పునరుద్ధరించని వైనం
- ఆటోల్లో రాకపోకలను నిత్యం రూ.50-60
- నెలకు దాదాపు రూ.1500 వరకు అధిక భారం
- ఆందోళన వ్యక్తం చేస్తున్న ప్రయాణికులు



రామంతాపూర్: జేబులో బస్సు పాస్ ఉంటే చాలు.. నగరంలోని వివిధ ప్రాంతాలకు పనినిమిత్తం వెళ్లి హాయిగా ఇంటికి తిరిగి వచ్చేవారు రామంతాపూర్ వాసులు. విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు ఇలా అందరూ ఉదయం బస్టాప్‌లో బస్సుకోసం ఎదురుచూసేవారు. టికెట్ ధరలు కూడా తక్కువ ఉండటంతో ఇబ్బందులు ఉండేవి కాదు. ఇదంతా కరోనాకు ముందు మాట.. కరోనా తర్వాత పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. కాలనీలకు ఆర్టీసీ బస్సు సేవలు నిలిచిపోయాయి. బస్ పాస్, టికెట్ ధరలు కూడా పెరిగిపోయాయి. దానికితోడు మెయిన్ రోడ్డు వరకు ఆటోల్లో రూ.30 చెల్లించి వెళ్లాల్సి వస్తోంది. అక్కడి నుంచి ఆర్టీసీ బస్సులను ఆశ్రయించాల్సిందే.. నిత్యం రాకపోకలకు ఆటోలకు దాదాపు రూ.50-60 అవుతున్నాయని, నెలకు రూ.1500లకు పైగా ఖర్చు చేయాల్సి వస్తోందని వివిధ కాలనీల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- కరోనా లాక్‌డౌన్‌కు ముందు ఓల్డ్ రామంతాపూర్ ఈ-సేవ కేంద్రం, కేసీఆర్‌నగర్, చర్చి కాలనీ, దేవేందర్‌నగర్‌ల నుంచి ఆర్టీసీ బస్సు సర్వీసులు నగరంలోని వివిధ ప్రాంతాలకు తిరిగేవి. రెండేళ్ల క్రితం కరోనా లాక్‌డౌన్ సమయంలో బస్సులను ఆర్టీసీ రద్దు చేసింది.
- పాత రామంతాపూర్ ఈ-సేవ కేంద్రాల నుంచి సికింద్రాబాద్ వరకు నడిచే 118 నెంబర్ బస్సులు, కేసీఆర్‌నగర్, చర్చి కాలనీ నుంచి రామంతాపూర్ ప్రధాన రహదారి, అంబర్‌పేట, గోల్నాక, చాదర్‌ఘాట్ మీదుగా కోటికి 115 నెంబర్ బస్సులు నడిచేవి.
- దేవేందర్‌నగర్, లక్ష్మీనారాయణ కాలనీ నుంచి రామంతాపూర్ ప్రధాన రహదారి మీదుగా హిమాయత్‌నగర్, సెక్రటేరియట్, లక్డీకాపూల్, ఖైరతాబాద్ మీదుగా కూకట్‌పల్లికి 113 నంబర్ బస్సులు నడిచేవి. లాక్‌డౌన్ తర్వాత ఈ బస్సులను రద్దు చేసిన ఆర్టీసీ మళ్లీ వాటిని పునరుద్ధరించకపోవడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.
- రామంతాపూర్‌లోని అంతర్గత కాలనీలు, బస్తీలు, ప్రధాన రహదారి హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ వద్ద ఉన్న బస్టాండ్‌కు చేరాలంటే షేరింగ్ ఆటోలకు రూ.30 ఖర్చు చేయాల్సి వస్తోంది. దీంతో విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారస్తులు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రజాప్రతినిధులు ఉప్పల్ డిపో అధికారులపై ఒత్తిడి తెచ్చి రామంతాపూర్ కాలనీలకు బస్సులను పునరుద్ధరించే విధంగా కృషి చేయాలని స్థానిక కాలనీలు, బస్తీల ప్రజలు, సంక్షేమ సంఘం నేతలు కోరుతున్నారు.

ఆటోలో వెళ్తున్నాం..



రామంతాపూర్‌లోని అంతర్గత బస్తీలు, కాలనీల నుంచి నగరంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లేందుకు ప్రధాన రహదారి వద్ద ఉన్న బస్టాండ్‌కు వెళ్లాలంటే మూడు కిలోమీటర్లు నడవాల్సి వస్తోంది. షేరింగ్ ఆటోలో రూ.30 ఇచ్చి బస్టాండ్‌కు చేరుకుంటున్నాం. వెంటనే రామంతాపూర్ ప్రాంతాలకు వచ్చే బస్సులను పునరుద్ధరించాలి.

– నర్సింహ, ఓల్డ్ రామంతాపూర్.

కొత్త బస్సులు రాగానే..

రామంతాపూర్ పరిధిలోని అంతర్గత కాలనీలు, బస్తీల నుంచి నడిచే ఆర్టీసీ బస్సులను లాక్‌డౌన్ సమయంలో రద్దు చేసిన మాట వాస్తవమే. ప్రస్తుతం వెంకట్‌రెడ్డినగర్‌కు మాత్రమే 18వీ బస్సులను నడిపిస్తున్నాం. ప్రస్తుతం బస్సుల కొరత ఉంది. త్వరలోనే కొత్త బస్సులు రాగానే అంతర్గత కాలనీలకు నడిపిస్తాం.

– మురళీధర్‌రెడ్డి, మేనేజర్, ఉప్పల్ బస్‌డిపో.



హెలికాప్టర్ ప్రమాదంలో మృతి చెందిన లెఫ్టినెంట్ కల్నల్ వీవీబీ రెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పిస్తున్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

మెడిసిన్ పూర్తయ్యే వరకు ఆర్థిక సాయం



మెడిసిన్ విద్యార్థికి ఆర్థిక సాయం అందజేస్తున్న బండారి లక్ష్మారెడ్డి

- విద్యార్థికి చేయూత అందించిన బీఎల్ఆర్ ట్రస్టు
- ఫస్ట్ ఇయర్ ఫీజు అందజేసిన బండారి లక్ష్మారెడ్డి

కుషాయిగూడ: మెడిసిన్‌లో ర్యాంకు సాధించిన మెడికల్ విద్యార్థికి బీఎల్ఆర్ ట్రస్టు చైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నేత బండారి లక్ష్మారెడ్డి చేయూత అందించారు. ఐదేళ్లకు అవసరమైన ఫీజు చెల్లించేందుకు ముందుకు వచ్చి మానవత్వం చాటుకున్నారు. చర్లపల్లి డివిజన్ చక్రీపురం కాలనీకి చెందిన పెరపు నర్సింహ, దేవమణి దంపతుల కుమారుడు ప్రశాంత్ మెడిసిన్‌లో 69 ర్యాంకు సాధించి ఉస్మానియా మెడికల్ కళాశాలలో సీటు సాధించాడు. ఆర్థిక స్థోమత లేని అతడి తల్లిదండ్రులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. విషయం తెలుసుకున్న బండారి లక్ష్మారెడ్డి ప్రశాంత్ తల్లిదండ్రులతో మాట్లాడి చదువుకు అవసరమైన ఆర్థిక సాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఐదు సంవత్సరాల పాటు పూర్తి ఫీజు తానే చెల్లించి అండగా ఉంటానని వారికి భరోసా ఇచ్చారు. చక్రీపురం కాలనీలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రశాంత్‌కు మొదటి సంవత్సరానికి సంబంధించి ఫీజు మొత్తాన్ని అందజేశారు. ట్రస్టు ప్రతినిధి నేమూరి మహేష్‌గౌడ్, పద్మారెడ్డి, కాలనీ అధ్యక్షుడు మొగిలి రాఘవరెడ్డి, రామచంద్రారెడ్డి, శ్రీకాంత్, మహేందర్, శ్రీనివాస్‌గౌడ్, జగన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గృహప్రవేశానికి హాజరైన మంత్రులు



హోంమంత్రి మహమూద్ అలీ, మేయర్ గద్వాల విజయలక్ష్మీ తదితరులు

కుషాయిగూడ: చర్లపల్లి రెడ్డికాలనీలో జరిగిన గ్రేటర్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి దంపతుల గృహప్రవేశ కార్యక్రమంలో మంత్రులు మహమూద్ అలీ, మల్లారెడ్డి, నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, డిప్యూటీ స్పీకర్ పద్మారావు, గ్రేటర్ మేయర్ గద్వాల విజయలక్ష్మీ, డిప్యూటీ మేయర్ శ్రీలతరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు, బీఆర్ఎస్ సీనియర్ నేత బండారి లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డి, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, కార్పొరేటర్లు పన్నాల దేవేందర్‌రెడ్డి, ప్రభుదాస్, స్వర్ణరాజ్, బన్నాల గీతాప్రవీణ్, మాజీ కార్పొరేటర్లు గొల్లూరి అంజయ్య, గుందారపు శ్రీనివాస్‌రెడ్డి, గంధం జ్యోత్స్న నాగేశ్వర్, అధికారులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

సంక్షేమ బోర్డు ఏర్పాటుకు కృషి చేయాలి



రేవంత్‌రెడ్డితో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సభ్యులు

అల్వాల్: తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం చైర్మన్ సీమ శ్రీనివాస్‌రావు, ప్రధాన కార్యదర్శి పి. సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా సంక్షేమ బోర్డు ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. ఉద్యమకారులను గుర్తించి వారికి సౌకర్య కల్పించాలని, పెన్షన్లు అందజేసేలా చర్యలు తీసుకోవాలని, ఉద్యమకారులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

పెండింగ్ పనులు పూర్తిచేయాలని డీసీకి వినతి



డీసీతో మాట్లాడుతున్న కార్పొరేటర్ సునీత

మౌలాలి: డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని మల్కాజిగిరి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రాజును కార్పొరేటర్ గున్నాల సునీతశేఖర్‌యాదవ్ శనివారం కలిసి పలు సమస్యలపై చర్చించి వినతి పత్రం అందజేశారు. హనుమాన్‌నగర్, నెహ్రూనగర్, న్యూమారుతీనగర్, గోకుల్‌నగర్‌లో 100 డయా ఆర్‌సీసీ పనులను ప్రారంభించాలని, పూలపల్లి బాలయ్య కాలనీలో సీసీ రోడ్డు మంజూరై ఆర్నెళ్లు గడుస్తున్నా ఇంతవరకు పనులు మొదలు పెట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పలు కాలనీల్లోని పెండింగ్ పనులను త్వరగా ప్రారంభించాలని డీసీని ఆమె కోరారు. కార్యక్రమంలో తివారి, ఉపేందర్, సుధాకర్, స్వాతి, శశికళ, హనుమాన్‌నగర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీయాలి



నమూనాలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ మీనాఉపేందర్‌రెడ్డి



వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థుల నమూనాలు

మౌలాలి: విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయాలని నేరేడ్‌మెట్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనాఉపేందర్‌రెడ్డి అన్నారు. జేజేనగర్‌లోని సెయింట్ జాన్స్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు రెబెకా మన్మోహన్ ఆధ్వర్యంలో శనివారం స్కూల్‌లో వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వారు హాజరై నమూనాలను పరిశీలించారు. హైకోర్టు న్యాయవాది డి.దినేష్, సుధామోహన్, సుమన్‌సింగ్, పద్మజ, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో లోకో పైలెట్ మృతి



బాలకృష్ణ (ఫైల్)

ఉప్పల్: ఉప్పల్ – వరంగల్ జాతీయ రహదారిపై శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో సౌత్ సెంట్రల్ రైల్వేకు చెందిన లోకో పైలెట్ దుర్మరణం చెందిన ఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ శంకర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఘట్‌కేసర్ ప్రాంతానికి చెందిన ఎం. బాలకృష్ణ(34) సనత్‌నగర్ రైల్వేలో లోకో పైలెట్ సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. 2021లో రెండో వివాహం సంధ్యతో జరిగింది. విధులకు హాజరయ్యేందుకు శనివారం తెల్లవారు జామున ఐదున్నర గంటలకు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఉప్పల్ గాంధీ విగ్రహం వద్ద వెనుక నుంచి వేగంగా వచ్చిన డీసీఎం వ్యాన్ అతడి ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. దీంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు భార్యకు సమాచారం అందించారు. భార్య సంధ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు.

సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటమే..



ఆమరణ నిరాహార దీక్షలో కూర్చున్న నేతలు

బోడుప్పల్: వక్ఫ్ బోర్డు బాధితుల సమస్య పరిష్కారం అయ్యే వరకు పోరాటం కొనసాగిద్దామని మాజీ ఎంపీ చాడ సురేష్‌రెడ్డి అన్నారు. బోడుప్పల్ నగర పాలక సంస్థ కార్యాలయం ఎదుట శనివారం వక్ఫ్ బోర్డు బాధితుల జేఏసీ ఆధ్వర్యంలో కార్పొరేటర్లు కుంభం కిరణ్‌కుమార్‌రెడ్డి, కొత్త దుర్గమ్మ, బీజేపీ అధ్యక్షుడు గోనె శ్రీనివాస్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోడుప్పల్‌లోని సుమారు ఏడువేల కుటుంబాలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్లాట్స్ కొనుగోలు చేసి ఇళ్లు నిర్మించుకున్నాయన్నారు. ఆ స్థలాలు, ఇళ్లను 50 సంవత్సరాల తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం వక్ఫ్ బోర్డు స్థలాలు చెబుతూ ప్రజలను రోడ్డుపైకి తెచ్చిందన్నారు. దీక్షకు సంఘీభావంగా బీజేపీ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొంపల్లి మోహన్‌రెడ్డి, ఘట్‌కేసర్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్ గౌడ్, కార్పొరేటర్ బొమ్మక్ కళ్యాణ్‌కుమార్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొన్నం తరుణ్‌గౌడ్, నేతలు పోగుల వీరారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, వెంకటేశ్‌గుప్త తదితరులున్నారు.

సీవరేజి లైన్ల ఏర్పాటుకు నిధులు కేటాయించాలి



ఉప్పల్: చిలుకానగర్ డివిజన్‌లో నూతన సీవరేజి లైన్ల ఏర్పాటుకు నిధులు కేటాయించాలని కోరుతూ శనివారం చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ జలమండలి ఎండీ దానకిషోర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. గ్రామ పంచాయతీలో పురాతన లైన్లతో అనేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఎండీ దానకిషోర్ నిధుల మంజూరుకు సానుకూలత తెలిపినట్లు కార్పొరేటర్ చెప్పారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఉన్నాడు.

సొంత పార్టీలోనే ఆదరణ కరువు



ప్రగతి

బోడుప్పల్: సొంత పార్టీలోనే తనకు ఆదరణ కరువైందని బీజేపీ మహిళా జిల్లా కార్యదర్శి ఎస్.ఎన్. ప్రగతి అన్నారు. బోడుప్పల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శనివారం ఆమె మాట్లాడారు. బీజేపీలోనే తాను ముందుకు సాగుతున్నానని కొంతమంది తనను మహిళ అని కూడా చూడకుండా కించపర్చే విధంగా మాట్లాడుతున్నారని అన్నారు. మహిళల సమస్యలపై పోరాటం చేస్తున్నందుకే తనకు అవమానం జరుగుతుంటే ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇదే విషయమై బీజేపీ జిల్లా అధ్యక్షుల దృష్టికి తీసుకెళ్లినా చర్యలు తీసుకోలేదన్నారు. రాష్ట్ర అధ్యక్షులు స్పందించి న్యాయం చేయాలని కోరారు.

విజయోత్సాహం



రామంతాపూర్‌లో మిఠాయిలు పంచుతున్న కార్పొరేటర్ శ్రీవాణి

రామంతాపూర్: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపర్చిన అభ్యర్థి ఏవీఎన్ రెడ్డి విజయం సాధించినందుకు శనివారం రామంతాపూర్‌లో కార్పొరేటర్ బండారు శ్రీవాణి ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి స్వీట్లు పంచారు. బీజేపీ డివిజన్ అధ్యక్షుడు బండారు వెంకటరావు, నాయకులు ముత్తినేని జగదీష్, తాళ్ల మంగగౌడ్, సోమశేఖర్‌గౌడ్, కుమారస్వామి, నారాయణ, దయానందరెడ్డి, తిరుపతయ్య పాల్గొన్నారు.

సమస్యలను పట్టించుకోని బీఆర్ఎస్ ప్రభుత్వం



మౌలాలిలో పర్యటిస్తున్న నందికంటి శ్రీధర్

మౌలాలి: రాష్ట్రంలో ప్రజల సమస్యలను బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ఇందిరమ్మ రాజ్యం వస్తేనే పేదల సమస్యలు పరిష్కారం అవుతాయని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ అన్నారు. మౌలాలి డివిజన్ షఫీనగర్, భరత్‌నగర్ కాలనీలో జోడో యాత్రలో భాగంగా ఇంటింటికీ తిరుగుతూ ప్రజాసమస్యలను శనివారం తెలుసుకున్నారు. బి-బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్‌యాదవ్, వంశీ ముదిరాజ్, ఉమామహేశ్వరియాదవ్, వినోద్‌యాదవ్, అరుణ్‌గౌడ్, హమీద్, సత్తన్న, రవి, ప్రకాష్, భాగ్యరాణి, ఆశయాదవ్ పాల్గొన్నారు.